అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 28 మే 2025 పేజీలు : 04



# అనంత నుండి మహానాడుకు భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## -15వేల మందితో బహిరంగసభకు హాజరవుతున్న ఎమ్మెల్యే

**అనంతపురం కలెక్టరేట్, మే 27 ప్రభాతవార్త**

జగన్‌మోహన్‌రెడ్డి మాకు కౌంట్ కూడా కాదని అతను ఒక చచ్చిన పాము అని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. మంగళవారం నుండి కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఆయన భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. అర్బన్ టిడిపి కార్యాలయం నుండి ఈ ర్యాలీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. జై చంద్రబాబు..జై నారా లోకేష్ అంటూ కాన్వాయ్ ముందుకు కదిలింది. తొలి రోజు కేవలం కొద్ది మంది ఆహ్వానితులతో మాత్రమే మహానాడుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో కరోనా, ఇతర పరిస్థితులను దృష్ట్యా తాము మహానాడును ఘనంగా నిర్వహించలేకపోయామన్నారు. ఈసారి జగన్‌రెడ్డి ఇలాఖాలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్బన్ నియోజకవర్గం నుండి 15 వేల మందికి తక్కువ కాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. బహిరంగ సభకు భారీ స్థాయిలో ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. కార్యకర్తలకు, నాయకులు ఏ కష్టం వచ్చినా ముందుండే పార్టీ తెలుగుదేశం అన్నారు. ఇటీవల ఎంపి అంబికా లక్ష్మీనారాయణ సోదరి, బావ ప్రమాదానికి గురైతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి ప్రత్యేక విమానాలు వేశారని గుర్తు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మిగతా 4 లో...



మహానాడుకు తరలివెళుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి తదితర నేతలు
















# యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్‌లో జిల్లా టాప్-3లో ఉండాలి

## -వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 27 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్‌లో జిల్లా టాప్-3 లో వుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్‌పై వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యాశాఖ, డిఆర్‌డిఏ, డ్వామా,హౌసింగ్, హెల్త్, ఆయుష్, స్పోర్ట్స్, తదితర శాఖల క్షేత్రస్థాయి అధికారులతో పలు దఫాలుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో క్షేత్రస్థాయి అధికారులు అందరిచేత యోగాంధ్ర మిగతా 4 లో...




# ప్రజాప్రతినిధులపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత మండిపాటు

- కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో దిక్కుతోచని స్థితిలో ఉమ్మడి జిల్లా రైతాంగం
- ఐదారు రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం.. ఒక్క సమీక్ష చేశారా..?
- ఉమ్మడి జిల్లాకు 1.14 లక్షల క్వింటాళ్లు మాత్రమే కేటాయించడమేంటి..?
- అసలు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఉన్నారా..?



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, మే 27 ప్రభాతవార్త బ్యూరో**

ప్రజాప్రతినిధులు తమ స్వార్థం, స్వప్రయోజనాలను వీడి ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్నా అన్నదాతల గురించి పట్టించుకునే నాథులే కరువయ్యారని, ఇప్పటి వరకు కనీసం ఒక్క సమీక్ష చేసిన పాపానపోలేదని మండిపడ్డారు. ఇకనైనా నిర్లక్ష్యం వీడి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే కేరళ తీరాన్ని తాకాయని, మరో ఐదారు రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుందన్నారు. విత్తన కేటాయింపులు, సరఫరా విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 15 లక్షల ఎకరాలకు పైబడి అన్ని పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. ఇందుకోసం 3.11 లక్షల క్వింటాళ్ల విత్తనం అవసరమని ప్రతిపాదనలు పంపితే కేవలం 1.14 లక్షల క్వింటాళ్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. గత ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు నష్టపోయాయని, ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికంగానే పంటలు సాగు అవుతాయన్నారు. ఓ వైపు రైతులు పంట సాగు సన్నాహకాల్లో ఉన్నా ఇప్పటి వరకు వేరుశనగ, కంది, ఆముదం, మొక్కజొన్న, పత్తి తదితర విత్తనాలు సరఫరా కాలేదన్నారు. గత రబీలో నాణ్యమైన విత్తనాలు వచ్చినా వాటిని కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోలేదన్నారు. రబీలో సాగు చేసిన వేరుశనగ అంతా ఇతర జిల్లాలకు తరలిపోయిందన్నారు. సాగుకు తగ్గట్టుగా విత్తనాలు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమవుతోందని తెలిపారు. 40 శాతం సబ్సిడీతో వేరుశన విత్తనం సరఫరా చేస్తామని చెబుతున్నారని, ఈనెలాఖరులోగా అన్ని రకాల విత్తనాల పంపిణీని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉందన్నారు. వైఎస్ జగన్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలిసి ఏటా రూ.13,500 అందజేశాయని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. గత ఎన్నికల సమయంలో అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక కేంద్రం వాటాతో కలిపి రూ.20 వేలు ఇస్తామని అంటున్నారన్నారు. పోనీ అదైనా ఇచ్చారా అంటే ఒక ఖరీఫ్, రబీ సీజన్ ముగిసి మరో ఖరీఫ్ సమీపిస్తున్నా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. జగన్ హయాంలో రైతులకు సున్నావడ్డీ, పావలా వడ్డీ అందేవని, కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదన్నారు. బ్యాంకర్లు రుణాలను రెన్యూవల్ చేయడం లేదని, రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా ఒక్క ప్రజాప్రతినిధి కూడా మాట్లాడడం లేదన్నారు. 2023-2024 ఖరీఫ్‌లో 17 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఎన్నికల తర్వాత కేంద్ర బృందం కూడా పర్యటించిందన్నారు. కానీ ఇప్పటి వరకు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. అదేవిధంగా 2024 ఖరీఫ్ సీజన్‌లో కూడా పెద్ద ఎత్తున పంటలు నష్టపోయారని, కానీ కేవలం 7మండలాలను మాత్రమేకరువు మండలాలుగా ప్రకటించారన్నారు. సెంట్రల్ టీం వచ్చి వెళ్లినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకున్న దాఖలా లేదని తెలిపారు. వైఎస్ జగన్ హయాంలో ఉచిత పంటల బీమా అమల్లో ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకాన్ని తీసేశారని అన్నారు. గత ఖరీఫ్, రబీ సీజన్‌లలో పంట నష్టపోయిన రైతాంగానికి కూడా ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదన్నారు. ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని, ఇటీవల జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబువచ్చి వెళ్లినా కనీసం రైతు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లలేకపోయారన్నారు.

### సబ్సిడీ విత్తనాలపై ఒక్క సమీక్ష అయినా చేశారా..?

ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఒక్క సమీక్ష అయినా జరిపారా? అంటూ ప్రజాప్రతినిధులపై అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. రైతుల కష్టాలను ఇప్పటికే ప్రతిపక్షాలు, రైతు సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయని.. పత్రికల్లో కూడా అనేక కథనాలు వస్తున్నట్లు చెప్పారు. ఇటీవల తాను వ్యవసాయశాఖ జేడీతో మాట్లాడితే వారం, 10 రోజుల్లో విత్తనాలు పంపిణీ చేస్తామని అంటున్నారని, కానీ రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు అందే పరిస్థితి లేదని అధికారులే చెబుతున్నారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఇద్దరు ఎంపీలు, 14 మంది ఎమ్మెల్యేలు కూటమి పార్టీలకు చెందిన వాళ్లే ఉన్నా రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల జెడ్పీ సమావేశం ఐదారు గంటలు జరిగితే రైతు సమస్యలపై ప్రస్తావించిన పాపానపోలేదన్నారు. అనవసరమైన విషయాలు, ఆ ఫొటో ఇక్కడుండాలి.. ఈ ఫొటో అక్కడుండాలి.. అని అనుకోవడమే సరిపోయిందన్నారు. గత ఏడాది డీఏపీ, యూరియా, పొటాష్ కృత్రిమ కొరత సృష్టించారని అనంత తెలిపారు. బస్తాపై రూ.30 నుంచి రూ.50 వరకు అధికంగా అమ్ముకున్నారన్నారు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి ఉందన్నారు. మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్‌లలో మాత్రమే యూరియా, డీఏపీ, పొటాష్ పెట్టుకున్నారని, కానీ అది 20 శాతం కూడా సరిపోదన్నారు. ఈ నేపథ్యంలో రిటైల్ వ్యాపారస్తుల నుంచి కొనుగోలు చేయాల్సి ఉంటుందని, కానీ వాళ్ల వద్ద కూడా స్టాక్ లేదన్నారు. మరో పది, 15 రోజుల్లో పంటలు సాగు చేయాలంటే ఎరువులు అందుబాటులో లేకుంటే ఎలాగని ప్రశ్నించారు.

రైతులు అష్టకష్టాలు పడుతుంటే ప్రజాప్రతినిధుల దృష్టంతా ఆదాయం, వ్యాపారాలపైనే ఉందని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలను, జగన్‌ను విమర్శించడంపైనే శ్రద్ధ చూపిస్తున్నారని.. ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన రైతాంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్నా ఒక్క సమీక్ష చేయలేదని, అసలు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఉన్నారా? అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని చెప్పారు. కడపలో మహానాడు జరుగుతోందని.. సీఎం, వ్యవసాయశాఖ మంత్రి, అందరూ అక్కడే ఉంటారన్నారు. తక్షణం సీఎంతో మాట్లాడి ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగం కష్టాలు తీర్చే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, రైతు విభాగం నగరాధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, కార్పోరేటర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమా.. నిరుద్యోగులకు ఏదీ భరోసా..?

- అధిరారుల నిర్లక్ష్యమా..
- ప్రజాప్రతినిధుల అలసత్వమా..
- పామిడిలో మూతపడ్డ టెక్స్‌టైల్‌పార్క్
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- ఆందోళనలో నిరుద్యోగ యువత



గత కాంగ్రెస్ పాలనలో ప్రారంభమై అనతికాలంలోనే ముతపడ్డ పామిడి టెక్స్‌టైల్‌పార్క్ ఇదే.

**పామిడి, మే 26 ప్రభాతవార్త**

వస్త్ర పరిశ్రమలో నీ విజయ గాధను నీవే సృష్టించుకో.. అన్న సూక్తితో గ్రామీణ యుతకు టైలరింగ్‌పై పూర్తిస్థాయి శిక్షణ ఇస్తూ వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించటం, స్వతహాగా వారంతా వ్యాపార రంగంలో రాణించే విధంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రక్కన నిర్మాణమైన టెక్స్‌టైల్‌పార్క్ మూతపడింది. టెక్స్‌టైల్‌పార్క్‌ను తిగిరి ప్రారంభించటంలో అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల అలసత్వం కారణంగా నిరుద్యోగ యువత ఆందోళన చెందుతుండగా రూ.కోట్ల నిధులు వృధాగా మారిపోయి లక్ష్యం నీరుగారుతోందన్నది పలువురి వాధన. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలను నెలకొల్పేందుకు చర్యలు చేపట్టామని ఈక్రమంలో స్కిల్ డెవెలెప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సహా మంత్రులు ప్రకటిస్తున్న తరుణంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నప్పటికీ ఆధిశగా కార్యరూపం దాల్చకపోవటం ఫలితంగా ప్రభుత్వమా.. నిరుద్యోగులకు ఏదీ భరోసా.. అంటూ నిరుద్యోగ యువత ఘోషిస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యమో.. ప్రజాప్రతినిధుల అలసత్వమో.. కానీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభమై లక్ష్యాన్ని చేరుకోకుండానే మూతపడ్డ పామిడి టెక్స్‌టైల్‌పార్క్‌కు ఎన్డీఏ ప్రభుత్వంలోనైనా ఆధరణ దక్కనేనా.. లేక షరా.. మామూలేనా.. అంటూ పలువురు వాఖ్యానిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన రాష్ట్ర బిసి సంక్షేమం, బలహీన వర్గాల సంక్షేమం, చేనేత జౌళీశాఖ మంత్రి సవిత ఇక్కడి టెక్స్‌టైల్‌పార్క్ విషయంపై అసెంబ్లీలో చర్చించిన ప్పటికీ సంబంధిత అధికారులు సందర్శించిన దాఖలాలు లేకపోవటంతో టెక్స్‌టైల్‌పార్క్ అసలు వృద్ధిలోకి వస్తుందా.. లేదా.. అన్నది అంతుపట్టని విధంగా తయారైంది.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్న ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పాలనలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనం రాంనారాయణరెడ్డి రూ.119.80 కోట్ల వ్యయంతో నిర్మించిన టెక్స్‌టైల్‌పార్క్‌ను ప్రారంభించగా కొంత కాలానికే మూతపడటం కారణంగా రూ.లక్షల విలువ చేసే టైలరింగ్ పరికరాలు తుప్పు పడుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యారన్న ఆరోఫణలు బలంగానే వినిపిస్తున్నాయి. టెక్స్‌టైల్‌పార్క్‌ను నడిపించే దిశగా ఒక్కోసారి ఒకరిని ఇన్‌చార్జ్‌లుగా నిర్మించిన సంబందిత అధికారులు పర్యవేక్షణ మరువటం ఫలితంగా అనతికాలంలోనే మూతపడిన సందర్భాలు కోకొల్లలు కాగా ఉద్యోగాలు లభిస్తాయని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత ఆశలు అడియాశలు అవుతున్నాయి. టెక్స్‌టైల్‌పార్క్‌ను ఆర్భాటంగా ప్రారంభించిన అప్పటి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు అభవృద్దిని సాధించి పామిడికి మంచి గుర్తింపు తీసుకొస్తామని ప్రకటించారు. అయితే గుర్తింపు సంగతి మొదట్లో కొన్ని గ్రూపుల వరకు మోడ్రన్ డ్రెస్సుల తయారీపై శిక్షణ నిర్వహించి కాలక్రమేణా శిక్షణకు బ్రేక్ పడగా అభివృద్దిని సాధించి గుర్తింపును తీసుకొస్తామని ప్రకటించిన వారంతా పట్టించుకున్న పాపాన పోలేదన్న విమర్శలున్నా యి. వస్త్ర పరిశ్రమలో 100 శాతం ఉద్యోగం గ్యారెంటీతో ఆపరేటర్ (బేసిక్), ఆపరేటర్ (అడ్వాన్స్),ఫినిషర్స్ అండ్ ప్యాకర్స్, క్వాలిటీ చెక్కర్, మెషన్ టెక్నీషియన్, పర్ఫేస్ ఆర్నమెంటేషన్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఐదేళ్ళ కాలంలో నైపుణ్యత సాధించి టెక్స్‌టైల్‌పార్క్ అభివృద్ధికి కృషి చేస్తామని స్మార్ట్ ఏటిడిసి ఉన్నతాధికారులు చేసిన వాగ్దానాలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ఈక్రమంలో అధికారాన్ని చేపట్టిన తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం టెక్స్‌టైల్‌పార్క్‌లో తిరిగి అట్టహాసంగా శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించగా అదికూడా మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలి పోయి నెలల వ్యవదిలోనే తిరిగి మూతపడటం గమనించదగ్గ విషయం. టెక్స్‌టైల్‌పార్క్‌లో పరిశ్రమలను నొలకొల్పేందుకు రూ.5 వేలకు 9 మంది వ్యాపారులు ఒక్కొక్కరు 7 సెంట్ల ప్రకారం స్థలాను పొందారు. ఎన్‌ఓసి లేకపోవటంతో నిర్మాణాలను చేపట్టలేదని దాదాపు రూ.1.73 కోట్ల ప్రాజెక్టు అని రూ.1.20 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని అప్పటి టెక్స్‌టైల్‌పార్క్ డిప్యూటీ డైరెక్టర్ ప్రస్తుత అనంతపురం మాజీ ఎంపి తలారి రంగయ్య అప్పట్లో ప్రకటించారు. నిధులున్నప్పటికీ టెక్స్‌టైల్‌పార్క్ మూతపడటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధగా తయారవ్వగా టైలరింగ్ శిక్షణ ప్రారంభం మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోవటానికి నిర్వాహణా లోపమా.. అధికారుల పర్యవేక్షణ లేకపోవటమా.. ప్యాకాల్టి సమస్యా.. స్థలాలను పొందిన వ్యాపారులు పరిశ్రమలను నెలకొల్పకపోవటమా.. అన్నది తేలాల్సి వుంది.

### ఎన్డీఏ పాలనలో టెక్స్‌టైల్‌పార్క్ తిరిగి ప్రారంభమయ్యేనా..

స్కిల్ డెవెలెప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామని ఈనేపద్యంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పరిశ్రమలను నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పలువురు మంత్రులు ప్రకటిస్తుండగా వస్త్ర వ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్దిగాంచిన పామిడిలో గత కొన్నేళ్ళుగా టెక్స్‌టైల్‌పార్క్ మూతపడటంతో నిరుద్యోగ యువతలో నిరాశ నెలకొందని తిరిగి టెక్స్‌టైల్‌పార్క్ ప్రారంభమైతే ఇక్కడ పూర్తిగా టైలరింగ్‌పై ఆధారపడ్డ నిరుద్యోగ యువతలో ఆశలు చిగురించి పూర్వవైభవాన్ని సంతరించుకునే అవకాశముందని పలువురు వాఖ్యానిస్తుండగా గమనార్హం. మరి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో దేవాదాయశాఖ మంత్రి అయిన అనం రాంనారాయణరెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, సత్యకుమార్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సంబందిత అధికారులతో సమన్వయంతో ప్రభుత్వంతో సంప్రదించి మూతపడ్డ టెక్స్‌టైల్‌పార్క్‌ను తిరిగి ప్రారంభించటానికి చర్యలు చేపడుతూ పామిడి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ ప్రజాసంక్షేమానికి పాటుపడుతూనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనావుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# బాధిత మహిళలకు రూ.13.30 లక్షల పంపిణీ


కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:

వివిధ కేసులలో బాధితులైన 50 మంది మహిళలకు వన్ స్టాప్ సెంటర్ ద్వారా 13.30 లక్షల పరిహారాన్ని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీదేవి అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని వన్ స్టాప్ సెంటర్ కార్యాలయంలో ఆమె వివిధ నేరాలలో బాధితులైన 50 మంది మహిళలకు పరిహారం మొత్తాలను అందించారు. ఈసందర్భంగా బాధిత మహిళలకు పిడి శ్రీదేవి కౌన్సిలింగ్ నిర్వహించి మహిళలు, చిన్నారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 2022 నుండి డిసెంబర్ 2023 వరకు ఫోక్సో, మానభంగం,కిడ్నాప్, వరకట్నపుహత్యలు, అమ్మాయిల్ని విక్రయించడం లాంటి కేసులలో 85 మంది బాధితులుకాగా వారిలో 50 మందికి వన్ స్టాప్ సెంటర్ ద్వారాపరిహారం అందజేయడం జరిగిందన్నారు. మిగిలినవారికి కూడా విడతల వారీగా పరిహారం చెల్లిస్తామని ఆమె తెలియజేశారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులను తీసుకొని వాటిని లోతుగా విచారణచేసి వాటి స్వభావం తెలుసుకొని బాధితులకు పరిహారం చెల్లిస్తామన్నారు. క్రైమ్ జరిగినప్పుడు నష్టపోయిన మహిళలు వన్ స్టాప్ సెంటర్లో దరఖాస్తు చేసుకుంటే తీవ్రతను పరిశీలించి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో లీగల్ అడ్వైజర్, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత


యోగా చేస్తున్న అధికారులు

కంబదూరు, మే 27, ప్రభాతవార్త

యోగాతో మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపిడివో సూర్యనారాయణ అన్నారు. యోగాంధ్రలో భాగంగా మంగళవారం ఉదయం కంబదూరు మండల కేంద్రంలోని ఓం శాంతి మందిరంలో కార్యాలయ సిబ్బందితో కలిసి ఆయన యోగా నిర్వచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాలయంలో తప్పనిసరిగా ఉదయం యోగా చేయాలన్నారు . కార్యక్రమంలో ఏవో తిప్పయ్య , ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిక్కీరప్ప భౌతిక కాయానికి నివాళులర్పించిన వైసీపీ నాయకులు


నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

బ్రహ్మసముద్రం మే 27 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం గుండి గాని పల్లి గ్రామానికి చెందిన చిక్కిరప్ప గుండెపోటుతో మరణించిన చీక్కిరప్ప భౌతిక కాయానికి నివాళులర్పించిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఐ గంగాధరప్ప మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి కార్యకర్తలతో కలిసి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండలం గుండి గాని పల్లి గ్రామ వాసి వైసిపి సీనియర్ కార్యకర్త కురుబ చిక్కిరప్ప అనారోగ్యంతో మృతి చెందారు మరణ వార్త తెలుసుకుని మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వైసిపి నాయకులు గుండిగానిపల్లి సర్పంచ్ అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ అండ్ ఎంపీటీసీ పోలేపల్లి లోకేష్, వైసీపీ జిల్లా పంచాయతీ రాజ్ విభాగం కమిటీ సెక్రటరీ గోపాల్ రెడ్డి, పీ మంజునాథ్, మాజీ ఎంపీపీ మహాదేవప్ప, వైసిపి యువ నాయకులు గుండిగానపల్లి గంగాధర, ఎల్లప్ప రాధాకృష్ణ తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు

# పోలేపల్లి లో సైబర్ నేరాలు ఆడపిల్లల భద్రతపై అవగాహన


కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మే 27 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి సూపర్వైజర్ రామాంజనమ్మ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలు వారి భద్రత గురించి సైబర్ నేరాలు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించి బాల్యవివాహాలు తల్లిదండ్రులు ప్రోత్సహిస్తుంటే ఆడపిల్లల వారికి వారు భద్రత విషయంలో బాల్యవివాహాలు చేయకూడదని చేసిన యెడల సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తామని ఆడపిల్లల బాల్య వివాహాలు అరికట్టడంలో భాగస్వామ్యం చేయాలని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు అనంతరం పోలీసులు సైబర్ నేరాల పట్ల కిషోర్ బాలికలు మహిళలకు అవగాహన కల్పించారు.

# పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలం



వాహనాలు వేలం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, మే 27 ప్రభాతవార్త

గుత్తి అర్బన్ సర్కిల్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు మంగళవారం స్టేషన్ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించారు.. ఈ సందర్భంగా తహశీసిల్దార్ ఓబులేసు, ఎస్ఐ సురేష్‌బాబుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. 17వాహనాలకు రవాణాశాఖఅధికారులు 72,452 రూపాయలు ధర నిర్ణయించారు.. అయితే అంతకుమించి ఇస్మాయిల్ అనే వ్యక్తి 1,06,790 రూపాయలకు వేలంపాడి వాహనాలను సొంతం చేసుకున్నారు. దీంతో ఊహించిన దానికంటే 40 వేల రూపాయల అధికంగా ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడులో పురం నాయకులు

## నేడు వైఎస్ఆర్ కడపకు 80 బస్సులు


మహానాడులో జిల్లా అధ్యక్షులు అంజన

హిందూపురం మే 27 ప్రభాతవార్త

వైయస్సార్ కడపలో తెలుగుదేశం పార్టీ అట్టహాసంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం లో హిందూపురం నుంచి శ్రీ సత్య సాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తోపాటు ముఖ్య నేతలను అయన కలిశారు. సీనియర్ నాయకులు ఎస్ ఎస్ అమర్నాథ్, భాస్కర్, సుమో శీన, డైమండ్ బాబా మొదలగువారు హాజరయ్యారు. కాగా ఎన్టీఆర్ పుట్టినరోజు 28వ తేదీన హిందూపురం నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కడపలో మహానాడుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బయలుదేరేందుకు 80 బస్సులను ఏర్పాటు చేశారు.

# 650 సర్వేనెంబర్లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించండి...!


ఆర్డీఓ కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యాయాదవ్

ధర్మవరం, మే 27(ప్రభాతవార్త)

పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవపురంలోని 650.2 సర్వేనెంబరులో జరిగిన బారీ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని సీపీఐ జిల్లాకార్యదర్శి వేమయ్యాయాదవ్, నియోజకవర్గ కార్యదర్శి ముసుగుమధులు డిమాండ్చేశారు. ఈమేరకు వారు ప్లంబర్స్ అసోషియేషన్, కార్మికసంఘం నాయకులు ఆర్డీఓ మహేశ్, తహసీల్దార్ నటరాజ్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 650.2 సర్వేనెంబరులో రూ.60కోట్లు విలువైన ప్రభుత్వ భూమినని పేదల పేర్లు చెప్పుకుని ప్లంబర్స్ యూనియన్, వివిద రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై ఆ ప్రభుత్వ భూమిని అర్హులైన ప్లంబర్స్కు అందకుండా తమ బినామీ పేర్లతో ఆ భూమిని అంతానొక్కేశారన్నారు. వీరికి అప్పటి తహసీల్దారమేశ్ అవినీతి అక్రమార్కులకుపూర్తిగా సహకరించారన్నారు. ప్లంబర్స్ యూనియన్ మాటున రాజు, సురేంద్ర, లతీఫ్‌లు తమ బంధువుల పేర్లతో బినామి పట్టాలు పొంది దాదాపు రూ.30కోట్లు విలువైన భూమిని పట్టాల రూపంలో దోచేశారని వారు ఆర్డీఓకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. దీంతోఅసలైన ప్లంబర్స్ కు అందకపోవడంతో వీధినపడ్డారని వీటిని తక్షణమే తొలగించి అర్హులైన వారిని గుర్తించి పట్టాలు ఇవ్వడం ద్వారా అర్హులకు న్యాయం చేసిన వారవుతారని వారు ఆర్డీఓను కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ సొమ్మును బినామీల పేర్లతో పటాలు పొందిన రాజు, సురేంద్ర, లతీఫ్ లపై 420 కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేమయ్యాయాదవ్ డిమాండ్ చేశారు. లేదంటే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆయన ఆర్డీఓ దృష్టికి తెచ్చారు. వారంలోగా సమస్యను పరిష్కరిస్తాం: మహేశ్, ఆర్డీఓ: 6502లో జరుగుతున్న అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాం. ఇందులో అర్హులు ఎంతమంది ఉన్నారు అనర్హులకు ఎంతమందికి ఇచ్చారన్న దానిపైకూలంకశంగా విచారిస్తున్నాం. అనర్హులను తొలగించి మీలో ఎవరెవరు అర్హులున్నారోగుర్తించి పట్టాలు అందచేసే బాధ్యత నాది. ఇంకా మిగిలిన వారుండి అందులో అర్హులై ఉంటే మిగతా ప్రాం తాలలో కూడా పట్టాలు ఇచ్చి ఆదుకుంటాం. అయితే దీక్షలు విరమించాలని సీపీఐ నాయకులకు ఆర్డీఓ సూచించారు. అయితే సీపీఐ నాయకులు మాత్రం దీక్షలవిరమణపై ఆర్డీఓకు ఎటువంటి హామీఇవ్వకుండా వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రం శెట్టిరమణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయులు, నాయకులు తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర, చిన్న, జనార్ధన్, మహిళా నాయకురాలు లలితమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.

# మార్కండేయ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు...!

## మార్కెండేయ స్వామి ఆలయంలో అమావాస్యపూజల్లో పద్మశాలియసంఘం కమిటీ సభ్యులు...!

ధర్మవరం, మే 27(ప్రభాతవార్త)


మార్కండేయ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పట్టణంలోని మార్కెండేయ స్వామి ఆలయంలో మార్గశిర మాసం మంగళవారం సాయంత్రం మహాలక్ష్మీ అమ్మవారికి అమావాస్య పూజలు నిర్వహించారు. ముందుగా మార్కెండేయ స్వామికి కార్యసిద్ధి వినాయక స్వామికి శ్రీచక్ర సమేత మహాలక్ష్మీ అమ్మవారికి, శ్రీకాశీవిశ్వేశ్వరస్వామికి,శ్రీ అభయ ఆంజనేయస్వామి, భద్రావతి ఋషులకి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీద్మశాలియ బహుత్తమ సంఘం అధ్యక్షులు పుత్తారుద్రయ్య, ఉపాధ్యక్షులు జింకానాగభూషణం, కమిటీ సభ్యులు, కులాభాందవులు ఉన్నారు. కాలబైరవస్వామి ఆలయంలో అమావాస్య పూజలు...! పట్టణంలోని చక్రవర్తి థియోటర్ ఎదురుగా స్వయంభు కాలబైరవస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా కూష్మాండ దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజారి ధనుంజయ ఆధ్వర్యంలో రెండురోజులపాటు అమావాస్య పూజలు నిర్వహించారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ప్రదోషకాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీ పోత్సవాన్ని ప్రారంబించారు. పట్టణంతోపాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు అదిక సంఖ్యలో తరలివచ్చి దీసోత్సవంలో పాల్గొన్నారు. బైరవుని ఎదుట గుమ్మడికాయపై దీపాలు వెలిగించారు. పూజలు అనంతరం పెద్దవడుగూరుకు చెం దిన రామలింగ ఆచారి దంపతులు పెద్దఎత్తున అన్నదానం చేశారు. అలాగే కం కణదార కార్యక్రమం కూడా కొనసాగింది. స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడికాయలు ఇంటికి కొబ్బరికాయలు కడితే నరదిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగి అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం.

# కొండూరు గ్రామంలో సర్వేను అడ్డుకున్న రైతులు


కొండూరులో సర్వేను అడ్డుకుంటున్న రైతులు

లేపాక్షి, మే 27 ప్రభాతవార్త

మండలంలోని కొండూరుగ్రామంలో పరిశ్రమల స్థాపన కోసం భూసేకరణ లో భాగంగా చేస్తున్న సర్వేను రైతన్నలు అడ్డుకున్నారు. మంగళవారం మండల సర్వేయర్లు, సచివాలయం సర్వేయర్లు భూములను సర్వే చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు సర్వేను అడ్డుకొని వాదోపవాదనలకు దిగారు. ఇంతవరకు గ్రామంలో గ్రామ సభలు నిర్వహించలేదని రైతులకు ఎలాంటి విషయం తెలుపకుండా సర్వే చేయడం ఏంటని, సర్వేయర్లను రైతులు నిలదీశారు. ఉన్నతాధికారుల సూచన మేరకు తమ భూములను సర్వే చేస్తున్నట్టు వారు తెలిపారు. రైతులు ససేమిరా అనడంతో సర్వేయర్లు అర్ధాంతరంగా సర్వేను నిలిపివేసి వెనుతిరిగారు.

# చౌక ధరల దుకాణాల వద్ద రేషన్ పంపిణీ

## -తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి, మే 27 ప్రభాతవార్త


మాట్లాడుతున్న సిఎస్‌డిటి మోహన్‌నాయక్

లేపాక్షి మండలంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణాల వద్ద జూన్ 1వ తేదీ నుండి రేషన్ పంపిణీ చేయాలని డీలర్లకు తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, సిఎస్‌డిటి మోహన్ నాయక్‌లు సూచించారు. మంగళ వారం వారు రేషన్‌డీలర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రభుత్వం సూచించిన సమయం ప్రకారం కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయాలన్నారు. కార్డుదారుల నుండి అధనంగా ఎలాంటి మొత్తాన్ని వసూలు చేయకూడదని హెచ్చరించారు. యుపిఐ చెల్లింపులను వినియోగించాలని డీలర్లకు సూచించారు. సీనియర్ సిటిజన్లకు, అంగవైకల్యం కలిగిన కార్డుదారులకు రేషన్ ఇంటి వద్దనే పంపిణీ చేయాలన్నారు. తూకాలు తక్కువ వేసినట్టు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

# యోగ పట్ల అవగాహన ర్యాలీ

గుత్తి, మే 27 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, ప్రతి ఒక్కరూ యోగాను పాటించాలని మున్సిపల్ కమీష నర్ జబ్బార్‌మియా సూచించారు. మంగళవారం గుత్తి పట్టణంలో యోగా పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ఎన్‌టిఆర్ సర్కిల్, గాంధీచౌక్ మీదుగా రాజీవ్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఖర్చులు లేకుండా యోగా పాటించడం వల్ల ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాంబాబు, డిఇ హేమచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాష, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.


# గుత్తికోటను పరిశీలించిన అధికారులు

గుత్తి, మే 27 ప్రభాతవార్త


గుత్తి కోటను పరిశీలిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు మంగళవా రం గుత్తి కోటను ఆర్డీఓ శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కోటలో విశాలంగా వున్న వ్యాయామశాల వద్ద వున్న స్థల పరిసరాలను పరిశీలించారు. జూన్ 2న జరగనున్న సామూహిక యోగా డే ను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కోట ప్రాశస్త్యం గురించి గైడ్ రమేష్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, తహశీల్దార్ ఓబులేసు, యోగా గురువు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధి సమాధి యోగ ఆధ్వర్యంలో గోరంట్లలో యోగాంధ్ర కార్యక్రమాలు


యోగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, మే 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని గోరంట్లలో సిద్ధ సమాధి యోగా గోరంట్ల శాఖ గురువులు సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ అధికారుల సహకారంతో శ్రీమాధవరాయ ఆలయ ప్రాంగణంలో జూన్ 21 వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగాసనాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, శారీరక వ్యాయామాలు, ధ్యానం వంటివి చేయించడం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి గోరంట్ల ప్రజలు, సిద్ధ సమాధి యోగా సభ్యులు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల అధికారులు, అన్ని వర్గాల వారు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రభుత్వ అధికారులు, సిద్ధ సమాధి యోగా సభ్యులు కోరుతున్నారు.

# వ్యవసాయశాఖ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్టు అక్రమం..!

## - వైఎస్సార్‌సీపీని అక్రమ కేసులు, అరెస్టులతో ప్రభుత్వం అణచివేయాలని చూస్తోంది - మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి


మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 27 ప్రభాతవార్త

వ్యవసాయశాఖ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్టు అక్రమమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది గడస్తుండగా రాష్ట్రంలో అక్రమ కేసులు, అణచివేత చర్యలు, కక్షపూరిత రాజకీయాలు తప్పుడుకేసులతో పాలనచేస్తున్నారన్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రత్యర్థి పార్టీ అయిన వైఎస్సార్‌సీపీను అణచివేసే చర్యలకు పాల్పడుతోందన్నారు. చివరకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, విశ్రాంత అధికారులను కూడా ఈ ప్రభుత్వం వదిలిపెట్టడం లేదన్నారు. మాజీసీఎం జగన్‌ను అప్రతిష్టపాలు చేయాలనే కుట్రలో భాగంగానే ఇలాంటి చర్యలకు ఈప్రభుత్వం పాల్పడుతోందన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను కూడా వదిలిపెట్టకుండా తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. టీడీపీ వారే తప్పుడు వాంగ్మూలాలు, సాక్షాల ను సృష్టించి కేసుల్లో ఇరిస్తున్నారని, కోర్టులు మందలించినా, తీవ్రమైన వ్యాఖ్యలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. చట్టాల ను అపహాస్యం చేస్తూ ప్రభుత్వ విధానాలను విమర్శించే వారిపై కుట్రలు చేసి అదుపు చేయాలని చూస్తోందన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని వైఎస్సార్‌సీపీ నాయకులపై ఒత్తిడి తెచ్చి పార్టీకు రాజీనామా చేయాలని ఒత్తిడి తెస్తోందన్నారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్స్, కక్షపూరిత రాజకీయాలకు ఆజ్యం పోసో _ందని ఇందుకు చంద్రబాబు, లోకేష్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. వేలాది మంది జీవితాలను నాశనం చేసిన మద్యం మహమ్మారిని పారద్రోలడానికి తీసుకున్న చర్యలను కుంభకోణాల కింద చూపించి ఈరోజు నిర్బంధాన్ని ప్రయోగించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వీటన్నింటినీ వైఎస్సార్‌సీపీ ఎదురొ్కంటుందని ఇలాంటి శాడిస్టు చర్యల్ని ఇప్పటికైనా ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. మహానాడులో కూడా ప్రతినిధులు నిర్బంధానికి వ్యతిరేకంగా గళం విప్పాలని కోరుతున్నామని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు.

# గుత్తిలో మన్రో జయంతి వేడుకలు


సమాధి వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుత్తి, మే 27 ప్రభాతవార్త


దత్త మండలాల జిల్లా కలెక్టర్ సర్ థామస్ మన్రో 264వ జయంతి వేడుకలను గుత్తి పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు, కమీషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ ఓబులేసు, ఎంపిడిఓ ప్రభాకర్ తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. రైతులకు, గంజి కరువు సమయంలో కూలీలకు ఆయన చేసిన సేవలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి, మేనేజర్ రాంబాబు, డిఇ హేమచంద్ర, యోగ గురువు కృష్ణయ్య, గైడ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు కనీస సౌకర్యాలు కరువు ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్

రాయదుర్గం, మే 27 ప్రభాతవార్త

కనేకల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాదు మంగళవారం పరిశీలించారు. కనేకల్ మండలంఎన్‌ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో ఎనర్జీ ఎస్ కార్మికుల ను త్రాగునీరు మజ్జిగ పేద తీర్చుకోవడానికి తార్పాల నీడ ఇలాంటివి ఏమన్నా కూలీలకు అందుబాటులో ఉంచారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్వతీ ప్రసాద్ మాట్లాడుతూ పనికి పోయిన చోట ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే తక్షణమే కట్టు కట్టడానికి కావలసిన వంటి మెడిసిన్స్ సౌకర్యం కూడా లేదన్నారు. అదే విధంగా నీళ్ల సౌకర్యం కూడా కల్పించడం లేదు మజ్జిగ ప్యాకెట్లు కూడా ఇవ్వడం లేదు ఎండలో పనిచేస్తూ వడదెబ్బ కొడితే దానికి బాధ్యత ఎవరు అని ఎన్‌ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా ప్రెసిడెంట్ పార్వతీ ప్రసాద్ మేడం మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. లేకపోతే రాబోయే రోజులు కరువు పని చేసే కార్మికులకు తీసుకొని సిపిఐ పార్టీ అదేవిధంగా మహిళా సంఘం వ్యవసాయ కార్మిక సంఘం తీసుకొని పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల సహాయ కార్యదర్శి శర్మాస్ కనేకల్ మండల అధ్యక్షురాలు పి హసీనా కనేకల్ మండలం కోశాధికారి లలి తసిపిఐ పార్టీ హనుమేష్ కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# త్రైత సిద్ధాంత భగవద్గీతయే శ్రీకృష్ణుని నిజబోధ కులాలు అహేతుకం మతాలు నిషిద్ధం


కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం.

గోరంట్ల మే 27 ప్రభాతవార్త

త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఉంట్లవారిపల్లి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గోరంట్ల మండలం లోని కమ్మువారి పల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది., ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్యఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని, మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు.కార్యక్రమం లో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఉంట్లవారి పల్లి కమిటీ అధ్యక్షులు,సభ్యులు ఆదినారాయణ, రంగప్ప, రాజు, సునీత, జయలక్ష్మి, ఈశ్వరమ్మ, పద్మ లు పాల్గొన్నారు.

# దళితులకు సమాన హక్కులు కల్పించి దళితుల అభివృద్ధి కోసం కృషి చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



మహానాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బుక్‌లెట్ తీసుకుంటున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



మహానాడులో సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మే 27 ప్రభాతవార్త

దళితులకు సమాన హక్కులు కల్పించి దళితుల అభివృద్ధి కోసం ఎల్లవేళ లా కృషిచేసిన ఏకైక పార్టీ తెలు గుదేశం పార్టీ అని ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మంగ ళవారం కడపలో నిర్వహించిన టిడిపి మహానాడు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర మంత్రి నారాలోకేష్‌కు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మనస్ఫూర్తిగా నమస్కారం తెలిపారు. ఎస్సీ సంక్షేమం గురించి మాట్లాడటం తన అదృష్ట మని, నాడు అన్న ఎన్టీఆర్ దళిత బాంధవుడిగా నిలిస్తే నేడు నారా చంద్ర బాబు నాయుడు దళిత సంక్షేమం కోసం 27 పథకాలను తీసుకొచ్చారన్నారు. ప్రతి దళిత వాడలో సిమెంట్ రోడ్డు వేసి మంచి నీటి వసతి కల్పించిన ఘనత యువనేత లోకేష్‌కు దక్కుతుందని, దళిత రైతుల కోసం భూములు కొనుగోలు చేసి వారికి భూములు పంచి సమాజంలో గౌరవం తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. అణగారిన వర్గాల పిల్లలకు విద్య అందించాలని, సమాజంలో సమాన హక్కులు లభించేలా చేయాలని కలలు గన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయలను నాడు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేడు చంద్రబాబు నాయుడు విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్నారు. దళితులు అన్ని రంగాల్లో ముందంజలో నడవా లన్న ఉద్దేశ్యం తోనే గతంలో ఎన్నడూ లేని విధంగా నారా చంద్రబాబు నాయుడు సబ్ ప్లాన్ రూపంలో 40వేల కోట్లను ఖర్చు చేశారని, ఎస్సీ రిజర్వేషన్లను 14 నుంచి 15 శాతానికి పెంచారని ఆమె గుర్తు చేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగిని, శాసనసభ స్పీకర్‌గా ప్రతిభా భారతిని, రాష్ట్రపతిగా కెఆర్.నారాయణను, తొలి దళిత ఆర్థిక మంత్రిగా తమ తాతయ్య అయిన మహేంద్రనాథ్‌ను, తొలి దళిత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కాకి మాధవరావును నియమించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. దళితుల కోసం చంద్ర బాబునాయుడు, టిడిపి ఇంత మేలు చేస్తే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం దళితులకు సంబంధించిన 27 పథకాలను రద్దు చేశారని, వైసిపి పాలనలో దళితులపై దాడులు పెరిగాయని, రాజ్య సభలో కేంద్రమే తెలియజేసిందన్నారు. అందుకే దళిత సమాజం జగన్‌ను చిత్తుగా ఓడించి చంద్ర బాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించు కున్నారన్నారు.

# నా తెలుగు కుటుంబం రాష్ట్ర భవిష్యత్తును మారుస్తుంది

## - మంత్రి నారా లోకేష్ ఆలోచనలు ఆరు శాసనాల్లో స్పష్టంగా తెలిపారు - మార్పు దిశగా నారా లోకేష్ తొలి అడుగు వేశారు - నా తెలుగు కుటుంబంపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన



సభ్యత్వ కార్డు నమోదు చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి



మహానాడులో పాల్గొన్న దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, మే 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను దృష్టిలో వుంచుకుని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ అడుగులు వేస్తున్నారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మహానాడు వేదికగా నారా లోకేష్ ప్రకటించిన ఇది నా తెలుగు కుటుంబంపై ఆయన స్పందించారు. కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, టిడిపి నాయకులతో కలిసి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా అనంతపురం స్టాల్ నందు తన సభ్యత్వ కార్డును నమోదు చేసుకుని కిట్ అందుకొని మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుప్రజల కోసమే తెలుగుదేశం పార్టీ పుట్టిందని ఆ రోజు ఎన్టీఆర్ దగ్గర నుండి పార్టీ అధినేత చంద్రబాబు, ఇప్పుడు నారా లోకేష్ కూడా అదే సిద్ధాంతంతో పని చేస్తున్నారన్నారు. అయితే మారుతున్న కాలానికి అణుగుణంగా పార్టీ ప్రాథమిక సిద్ధాం తాలకు ఏమాత్రం ఆటంకం కలిగించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాల్సిన అవసరం వుందన్నారు. ఇందులో భాగంగానే నారా లోకేష్ నా తెలుగు కుటుంబం పేరుతో ఆరు శాసనాలను ప్రటించారన్నారు. ఇది మార్పు దిశగా వేసిన తొలి అడుగు అన్నారు. తెలుగు జాతి - విశ్వ ఖ్యాతి, పేదల సేవలో సోషల్ రీఇంజినీరింగ్, స్త్రీ శక్తి, అన్నదాతకు అండగా, యువగళం, కార్య కర్తే అధినేత ఈ ఆరు శాసనాలు రాష్ట్ర భవిష్యత్తును మార్చనున్నా యన్నారు. యువగళం పాదయాత్రలో ఎన్నో రోజుల పాటు ప్రజల మధ్య వుండి తెలుసుకున్న అంశాల ఆధారంగా వారికి ఏం చేస్తే బాగుంటుందన్నది ఆలోచించి వీటిని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం 5 లక్షల ఇన్సూరెన్స్ వంటి తీసుకొచ్చారన్నారు. కార్యకర్తలు లేనిదే పార్టీ లేదన్న ఉద్దేశ్యంతోనే వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ కార్యకర్తలే అధినేత అన్నది తీసుకొచ్చారన్నారు. ఓ వైపు రాష్ట్ర ప్రజల అభ్యున్నతితో పాటు కార్యకర్తల గురించి కూడా అంతే చిత్తశుద్ధితో ఆలోచిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 27 ప్రభాతవార్త

అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అమృత్ 2.0పై జిల్లా స్థాయి అడ్వైజరీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం, గుంతకల్లు, తాడిపత్రి, తదితర మున్సిపాలిటీల్లో అమృత్ 2.0 కింద చేపట్టిన పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ పరిధిలో హైబ్రిడ్ అన్యునిటి మోడ్లో చేపట్టే పనుల పూర్తిపై ప్రత్యేక చొరవ తీసుకుని పని చేయాలన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విధంగా ఆయా మున్సిపాలిటీల్లో డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని, ఇందుకోసం ఇన్‌చార్జ్ అధికారులను నియమిం చాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్, సర్వేపై అధికారులు దృష్టి సారించాలని, డ్రైవ్‌మోడ్‌లో చేపట్టా లని, ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఇఇ ఆదినారాయణ, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ శేషాద్రిశేఖర్, నగర పాలక సంస్థ ఎస్ఇ చంద్రశేఖర్, హార్టికల్చర్ ఏడి ఫిరోజ్‌ఖాన్, పబ్లిక్ హెల్త్ డిఇలు కేతన్‌కుమార్‌రెడ్డి, జ్యోతి, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను వంచించేందుకే మహానాడు

## - రాయలసీమకు ఇచ్చిన హామీలపై తీర్మాణాలు చేయండి - మాజీ మంత్రి శైలజానాథ్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శైలజానాథ్

అనంతపురం సిటీ, మే 27 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీల నుంచి ప్రజలను వంచించేందుకే మహానాడు పేరిట దగానాడు చేస్తున్నారని మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త సాకే శైలజానాథ్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దివంగత నేత ఎన్టీఆర్ టిడిపిని ఏర్పాటు చేస్తే చంద్రబాబునాయుడు ఆయనను అధికారంలోంచి లాగేసి వశ్రాయ్ హోటల్ వద్ద చెప్పులు వేయించి అసెంబ్లీలో మాట్లాడటానికి కూడా అవకాశం కల్పించకుండా బయటకు గెంటేశారన్నారు. ఎన్టీఆర్ చేరదీస్తే ఆయన చావుకే చంద్రబాబునాయుడు కారణమై నేడు ఎన్టీఆర్ చిత్రపటానికి చంద్రబాబునాయుడు పూలమాల వేస్తుంటే నేడు ఆ యన ఆత్మ క్షోభిస్తోందన్నారు. టిడిపికి వారసులు నందమూరి కుటు ంబీకులా, చంద్రబాబునాయుడా అని, కుమారులు వారసులు అవుతారు కానీ అల్లుడు ఏ విధంగా వారసులు అవుతారన్నారు. నేడు ఎన్టీఆర్ ఏ ఆశయా లతో అయితే స్థాపించారో అదే ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. దళిత యువకులను రోడ్డుపై విచక్షణ రహితంగా కడుతుం డటం మాజీ ప్రజా ప్రతినిధులపై పోలీసులు వాడుతున్న భాష చూస్తే పోలీసు వ్యవస్థ ఏ విధంగా రాష్ట్రంలో ఉందో గమనించాలన్నారు. హామీ లు అమలు చేసేం దుకు నిధులు లేవం టున్న చంద్ర బాబు నేడు లగ్జరీకి అలవాటు పడి లగ్జరీ కార్లు, లగ్జ రీ హెలీక్యాప్టర్లు వాడు తున్నా రని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాయలసీమ ప్రాంతానికి ఇచ్చిన హామీలపై మహానాడులో తీర్మాణం చేసే దిశగా ఈ ప్రాంత ప్రజా ప్రతి నిధులు కృషి చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర పై ప్రజల్లో చైతన్యం పెంపొందించుకోవాలి

## ర్యాలీలో నగర కమిషనర్ బాలస్వామి



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కమిషనర్ బాలస్వామి

అనంతపురం మే 27 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం పై ప్రజల్లో చైతన్యం కల్పించడానికి వీలుగా నగరిపాలక సంస్థ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని మంగళవారం మున్సిపల్ ఆఫీస్ నుంచి టవర్ క్లాక్ వరకు పెద్దయెత్తున నిర్వహించారు అలాగే క్లాక్ టవర్ చుట్టూ మానవహారము తో , ఆరోగ్యమే మహాభాగ్యం ఇతర యోగా సంబందించి నినాధాలు చేయడం జరిగినది. ఈ సంధర్భుముగా కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం, జిల్లా కలెక్టర్ అధేశాలను అనుసరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించడానికి అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవము అయిన జూన్ 21 రోజున యోగా కార్యక్రమము లో పాల్గొనుటకు ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో విశాఖపట్నంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ను https:// yogandhra. ap.gov.in/ /home/launchone లో చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ మీద క్లిక్ చేస్తే ట్రైనర్ రిజిస్టర్, సిటిజన్ రిజిస్టర్ అని వస్తుంది, సిటిజన్ రిజిస్టర్ మీద క్లిక్ చేసి పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డ్, జెండర్, డేట్ ఆఫ్ బర్త్, కమ్యూని కేషన్ అడ్రస్, పూర్తి వివరాలు నమోదు చేసిన తర్వాత ఓటిపి మీద క్లిక్ చేస్తే మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుంది, ఓటిపిని ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసు కోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగిం చుకొని రిజిస్ట్రేషన్ చేసుకో వాలని, పెద్దఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని సూచిం చారు. ఈ కార్యక్రమము లో నగరపాలక కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమి షనర్ డాక్టర్ పావని, ఎస్.ఈ చంద్ర శేఖర్, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# భూసేకరణ పెండింగ్ పనులను సత్వరం పూర్తి చేయండి

## - జిల్లాకలెక్టర్ టి. ఎస్. చేతన్



సమీక్ష సమావేశం లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్), మే 27 , ప్రభాతవార్త

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు సంబంధిత అధికారులు కలెక్టర్ కార్యాలయానికి నివేదికల అందజేయాలని ఆదేశించారు. ఎన్ హెచ్ 342 ప్యాకేజీ బుక్కపట్నం మండలం బుచ్చైగారిపల్లి భూ సేకరణకు సంబంధించిన పనులపై సమీక్షించారు. ముదిగుబ్బ మండలం దొరిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోడ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్యాకేజీ 2:పుట్టపర్తి మండలం అమ గొండ పాళం గ్రామం మరియు చెల్లింపు పెండింగ్‌లో సమీక్షిం చారు.ఎలాంటి పెండింగ్లో లేకుండాసత్వరమే పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు. ఏమైనా సమ స్యలు ఉన్నచో భారత జాతీ య రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివి జన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పెనుగొండ ఆనంద్, పుట్టపర్తి సువర్ణ, కదిరి శర్మ, ధర్మవరం మహేష్ ఎన్ హెచ్ ఎ ఐ పిడి బి అశోక్ కుమార్, కే మల్లికార్జునరావు, బి నాగరాజు, గిడ్డయ్య, ల్యాండ్ అక్విజేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన రాయలచెరువు జట్టు



విజేత జట్టుకు ట్రోఫీలు అందచేసిన దృశ్యం

యాడికి, మే 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న జె.సి.వై.ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో మంగళవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో యాడికి జట్టుపై రాయలచెరువు జట్టు 6 పరుగుల తేడాతో గెలుపొంది విజేతగా నిలిచింది. గెలుపొందిన రాయలచెరువు జట్టుకు 30 వేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీ అందచేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 16 నుండి ఈ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 41 జట్లు పాల్గొన్నాయి. మొదటిగా బ్యాటింగ్ చేసిన రాయలచెరువు జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 75 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన యాడికి జట్టు నిర్ణీత 12 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేసి 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ టోర్నీలో రాయలచెరువు జట్టు విజేత కాగా యాడికి జట్టు రన్నర్స్‌గా నిలిచింది. మూడవ స్థానం కొరకు యాడికి సాయిబాబా జట్టు కొట్టాల పల్లి జట్టు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన కొట్టాలిపల్లి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 85 పరుగులు సాధించగా యాడికి సాయిబాబా జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 84 పరుగులు చేసి ఒక పరుగు తేడాతో ఓటమిపాలైంది. మూడవ స్థానాన్ని కొట్టాలపల్లి జట్టు కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన రాయలచెరువు జట్టుకు 30 వేల రూపాయలను యాడికి "లియో క్లబ్ ఆఫ్ యాడికి" అందచేశారు. రన్నర్స్‌గా నిలిచిన యాడికి దేవా ఆర్మీ జట్టుకు 20 వేల రూపాయలను గన్నే రమేష్, నభీషా, రజా ఆయిల్ మిల్ కలిసి అందచేశారు. మూడవ స్థానంలో నిలిచిన కొట్టాలపల్లి జట్టుకు 10 వేల రూపాయలను యాడికి టిడిపి నాయకులు తిరంపురం నీలకంఠ అందచేశారు.. మ్యాన్ ఆఫ్ ది సీరిస్‌గా కొట్టాలపల్లి జట్టుకు చెందిన ఉదయ్ కుమార్‌రెడ్డికి ట్రోఫీని అందచేశారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్ గా దేవా ఆర్మీ జట్టుకు చెందిన ఓబులేసు ఎంపిక కాగా అతనికి క్రికెట్ బ్యాట్ అందచేశారు. రాయలచెరువు జట్టుకు చెందిన లోకేష్‌కి బెస్ట్ బౌలర్ అవార్డును అందచేశారు. టోర్నీ నిర్వాహకులు సాయి, చెన్నా రవి, సుందర్‌లను ఘనంగా సత్కరించారు. అంపైర్లుగా వ్యవహరించిన సీనియర్ క్రీడాకారులు భూపతి, జాన్సన్, గన్నే కుమార్, ప్రసన్న, సురేష్, మధు, పఠాన్, సతీష్, మంజు, టెంకాయల సురేష్‌లు, బహుమతుల దాతలు తిరంపురం నీలకంఠ, గన్నె రమేష్, లియో సభ్యులు, విశాలాక్షి సేవా ట్రస్ట్ గుండా నారాయణ స్వామి, ఎయిర్‌టెల్ ఆదిరెడ్డిలను యూ ట్యూబర్లు సాయి, నరసింహ, శివలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఆదినారాయణ, సుబహాన్, రామచంద్ర, కూన వెంకటస్వామి, వంకం నాగరాజు, వెలిగండ్ల ఉపేంద్ర, కడ్డీలు నాగేంద్ర, నీలూరు చంద్రశేఖర్, పూలతోట రవి, లియో క్లబ్ సభ్యులు శివహరి రాజశేఖర్, తిరు, శివ, కుమార్, యువరాజ్, నరేష్ పాల్గొన్నారు. దాదాపు 2 లక్షలు వెచ్చించి టోర్నమెంట్‌ను నిర్వహించిన జె.సి అభిమానులను విశ్వం వారి టీమ్‌ను యాడికి మండల ప్రజలు కొనియాడారు.

## నేడు ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని ప్రతి ఏడాది రాష్ట్ర పండుగగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కు మార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పురస్కరించుకొని ఎన్‌టి ఆర్ జయంతి ఉత్సవాలను స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో బుధ వారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అనధికారులు, ప్రజాప్రతి నిధులు, కళాకారులు, తదితరులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## అనంత నుండి మహానాడుకు భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**మొదటిపేజి తరువాయి...** ఆధ్వర్యంలో కోటి సభ్యత్వాలు చేశామని ఇది ఏ ప్రాంతీయ పార్టీకి లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఎప్పటికీ తమ ప్రభుత్వం చేయదని ఆయన స్పష్టం చేశారు. గతంలో సభలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలంటే పరదాలు కట్టడం, చెట్లు కొట్టడం వంటివి చేసేవారని అలాంటి అవసరం తమకు లేదన్నారు. మేము ఏ కార్యక్రమం చేసినా బహిరంగంగా ప్రజల మధ్యనే చేస్తున్నామన్నారు. జగన్‌రెడ్డిని టార్గెట్ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయనకంత సీన్ కూడా లేదని దగ్గుపాటి అన్నారు. తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నదే మహానాడు ద్వారా మరోసారి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్‌లో జిల్లా టాప్-3లో ఉండాలి

**మొదటిపేజి తరువాయి...** రిజిస్ట్రేషన్స్ చేయించాలని, రిజిస్ట్రేషన్స్ పై జిల్లా అధికారులు నిత్యం మానిటర్ చేయాలన్నారు. రిజిస్ట్రేషన్స్‌లో జిల్లా టాప్-3 లో వుండేలా చూడాలని, ప్రజలు, వారి కుటుంబ సభ్యులు, అధికారులు, ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్స్ చేసుకోవాలని, అధికారులంతా రిజిస్ట్రేషన్‌పై మరింత దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని విద్యాశాఖ పరిధిలో ఉపాధ్యాయులు, పిల్లలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆయా శాఖల మండల అధికారులు రిజిస్ట్రేషన్స్ విస్తృతస్థాయిలో చేయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దుకుంట జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న వైసీపీ నాయకులు.

నల్లమాడ మే 27 ప్రభాతవార్త,

. పుట్టపర్తి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను మంగళవారం మండల పార్టీ కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మొదట పార్టీ శ్రేణులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక వైయస్సార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 55 కిలోల కేకును కట్ చేసి బెడ్డు ముక్కలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుంచి ప్రజా సంక్షేమం కోసం పరితపించే నాయకుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టిడికేశవరెడ్డి, జిల్లా నాయకులు పొరకల రమణ, రామాంజనేయులు, కుళ్ళాయ్ నాయక్, దుంగావత్ రాజు నాయక్,దుద్దుకుంట వెంకటరెడ్డి, ఆర్ పి రెడ్డి, ప్రభాకర్ నాయుడు, గోవిందు రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడుకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు



.మహానాడు వేదికపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, మే 27, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ కడపలో అట్టహాసంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు మంగళవారం భారీగా తరలి వెళ్లారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి వేలాదిగా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహానాడు కార్యక్రమానికి మొదటి రోజు భారీగా హాజరయ్యారు. మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె ఫోటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలను పరిశీలించారు.

## శ్రీబుగ్గరామలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రి టౌన్, మే 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరా మలింగేశ్వరస్వామికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వైశాఖ అమావాస్యను పురస్కరించుకుని ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు పట్టువస్త్రాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.